
కళాప్రపూర్ణ
గణపతిరాజు అచ్యుతరామరాజు
1924—2004

# విషయసూచిక


| క్రమసం | వ్యాసం | రచయిత పేరు | పేజి నెం. |
|---|---|---|---|
| | అచ్యుతరామరాజుగారి ప్రొఫైల్ | | 4 |
| | ఆంధ్రా యూనివర్సిటీ 'కళాప్రపూర్ణ' బిరుదుపత్రం | | 6 |
| | ప్రముఖులతో అచ్యుతరామరాజు గారు | | 7 |
| | ఒక మాట | గొల్లపూడి మారుతీరావు | 9 |
| 1. | ప్రియమిత్రుడు | డా॥ ఆవంత్స సోమసుందర్ | 14 |
| 2. | గణనీయ జ్ఞాపకాలు | డా॥ అద్దేపల్లి రామమోహనరావు | 18 |
| 3. | కళాతపస్వి.... | ఆచార్య వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి | 19 |
| 4. | మార్గదర్శి | ఆచార్య కోలవెన్ను మలయవాసిని | 21 |
| 5. | అచ్యుతకాంతి | మానాప్రగడ శేషసాయి | 24 |
| 6. | అమృత ఫలద్వయం | డా॥ రామవరపు శరత్‌బాబు | 25 |
| 7. | నేనెరిగిన రాజుగారు | ప్రొ॥ చందు సుబ్బారావు | 26 |
| 8. | అచ్యుత స్మృతి | డా॥ దామెర వేంకట సూర్యారావు | 28 |
| 9. | నాటక సాహిత్య కళారంగం | అంగర సూర్యారావు | 29 |
| 10. | 'ద సోల్ ఆఫ్ ఎ సిటీ' | ప్రొ॥ ఎ. ప్రసన్నకుమార్ | 29 |
| 11. | చిరస్మరణీయుడు | చలసాని ప్రసాద్ | 30 |
| 12. | బహుముఖ ప్రజ్ఞాశాలి | దుగ్గిరాల సోమేశ్వరరావు | 31 |
| 13. | నభూతో నభవిష్యతి | తోట తిరుపతిరావు | 35 |
| 14. | తిరస్కృతి నాటకసమీక్ష | | 36 |
| 15. | ఇన్‌స్పెక్టర్ జనరల్ –కరపత్రం | | 37 |
| 16. | ఫోటో చిత్రములు | | 38 |
| 17. | బ్రహ్మర్షి | ఆచార్య వోలేటి బంగారేశ్వరశర్మ | 40 |
| 18. | రాజుగారి భాషాభిమానం | ఆచార్య దుగ్గిరాల విశ్వేశ్వరం | 42 |
| 19. | సకల కళాప్రపూర్ణ నిష్ణాతుడు | ఆచార్య పొన్నపల్లి వేంకటకృష్ణయ్య | 44 |
| 20. | నాకు తెలిసిన అచ్యుతరామరాజు | పండిత ఆదిభట్ల వెంకటరమణ | 46 |
| 21. | క్షాత్రశైలి | డా॥ యు.ఎ. నరసింహమూర్తి | 47 |
| 22. | ఆయన మీ అన్నగారేనా? | ప్రొ॥ జి. వేంకటపతిరాజు | 48 |
| 23. | అన్నయ్య | ప్రొ॥ జి.వి.ఎస్.ఎల్. నరసింహరాజు | 50 |
| 24. | అపూర్వ నటశేఖరుడు | డా॥ పోతుకూచి సాంబశివరావు | 54 |
| 25. | ఒక వ్యవస్థ | కస్తూరి | 55 |
| 26. | కళాప్రపూర్ణ శ్రీ అచ్యుతరామరాజు | కాశీ విశ్వనాథ్ | 57 |
| 27. | ఇంకా గుర్తున్నాయి | బాలి | 63 |
| 28. | జీవితాంతం గుర్తుంచుకోదగ్గ ఓ జ్ఞాపకం | ఏ.యస్వీ. రమణారావు | 66 |
| 29. | గోవిందుడు అందరి వాడేలే... | ద్విభాష్యం రాజేశ్వరరావు | 69 |
| 30. | నివాళి | మల్లాప్రగడ రామారావు | 76 |
| 31. | నా జ్ఞాపకాల పుటల్లో... | ఆదూరి వేంకట సీతారామమూర్తి | 78 |

| | | | |
|---|---|---|---|
| 32. | ప్రేమకు మారుపేరు | వై.వి.ఎస్. నూకరాజు (శివ్రాజు) | 80 |
| 33. | విజ్ఞాన సర్వస్వం | వృద్ధుల కళ్యాణ రామారావు | 82 |
| 34. | వ్రాతప్రతుల విశేషాలు | గణపతిరాజు అచ్యుతరామరాజు | 84 |
| 35. | సమున్నత విజ్ఞానగని | అడపా రామకృష్ణ | 85 |
| 36. | కొన్ని జ్ఞాపకాలు | ప్రొ॥ బి.వి.యస్.భానుశ్రీ | 86 |
| 37. | స్నేహశీలితో కొన్ని జ్ఞాపకాలు | ఆచార్య గోపాలకృష్ణ అబ్బూరి | 88 |
| 38. | బహుముఖ ప్రజ్ఞా భాస్వరులు | డా॥ మీగడ రామలింగస్వామి | 90 |
| 39. | సాహితీ సాంస్కృతిక సమ్రాట్ | ఆచార్య పల్లా రాజారావు | 92 |
| 40. | నా(టక) అనుబంధం-ప్రియబంధం | దూసి శ్రీరామమూర్తి | 94 |
| 41. | రచయితల ఫోటోలు | | 96 |
| 42. | సరిలేరు నీకెవ్వరు... | భళ్ళమూడి రామమూర్తి | 100 |
| 43. | మకుటంలేని మారాజు | ఎస్.కె. మిశ్రో | 102 |
| 44. | ఆరుపదుల అనుబంధం | యళ్ళాయి శంకరరావు | 104 |
| 45. | కారణజన్ముడు | వేముగంటి వాసుదేవరావు | 108 |
| 46. | స్నేహపాత్రులు... | శ్రీరంగం సుబ్బారావు | 110 |
| 47. | విశాఖ నగరానికి వేగుచుక్క | భాట్టం శ్రీరామమూర్తి | 111 |
| 48. | రాజుగారితో నా అనుభవాలు | వెల్చేటి సుబ్రహ్మణ్యం | 112 |
| 49. | మంచి మకుటం గల మా రాజుగారు | శివల జగన్నాథరావు | 116 |
| 50. | పంచాశద్వర్ణ రూపేణ.... | డా॥ జి.బి.రామకృష్ణశాస్త్రి | 117 |
| 51. | అభినందన | డా॥ సి.నారాయణరెడ్డి | 123 |
| 52. | "రమ్యారామం"లో తరంగిణి – అమరం | డా॥ నాగభైరవ కోటేశ్వరరావు | 123 |
| 53. | అంతరంగ తరంగాలు | డా॥ టి. సరస్వతీదేవి | 124 |
| 54. | నాటక రారాజు | ఆచార్య చాట్ల శ్రీరాములు | 127 |
| 55. | ఓ నగరం చరిత్ర | ఆచార్య పేరాల బాలమురళీకృష్ణ | 129 |
| 56. | 'ఏ వెర్సటైల్ జీనియస్' | ఎస్. జానకిరామశాస్త్రి | 130 |
| 57. | ఒక ఋషి | దూసి ధర్మారావు | 131 |
| 58. | ఉపజ్ఞారచనోహకు.... | రాంభట్ల నృసింహశర్మ | 133 |
| 59. | నడిచే విజ్ఞాన సర్వస్వం | సి.ఎస్.రావు IES (Retd.) | 137 |
| 60. | కవికుల గురువు | శేఖరమంత్రి ప్రభాకరరావు | 139 |
| 61. | మహిత స్ఫూర్తి | డా॥ మోటూరి శ్రీరామకృష్ణ | 139 |
| 62. | చంద్రుడికో నూలుపోగు | అబ్బులు పోలవరపు | 140 |
| 63. | మరపురాని మహామనీషి | మంగు శివరామప్రసాద్ | 141 |
| 64. | రచనలకు స్ఫూర్తి | మేడా మస్తాన్‌రెడ్డి | 143 |
| 65. | హాస్యప్రియులు | యాతగిరి శ్రీరామ నరసింహరావు | 144 |
| 66. | కళలకు రారాజు | దూర్వాసుల భాస్కరమూర్తి | 145 |
| 67. | మా వీధిలోని మహావ్యక్తి | డా॥ సరస్వతుల రత్నాశాస్త్రి | 146 |
| 68. | శ్రీ గురుభ్యోనమ: | పి.బి.వి.రాజు | 147 |
| 69. | ధ్రువతార | నందూరి రామకృష్ణ | 148 |

| | | | |
|---|---|---|---|
| **70.** | పరిశోధకుల మార్గదర్శి | డా॥ కాందూరి సీతారామచంద్రమూర్తి | **148** |
| **71.** | మేరుపర్వత నగధీరుడు | కొత్తపల్లి బంగారరాజు | **149** |
| **72.** | సమవర్తి | ద్వివేదుల సోమనాథశాస్త్రి | **150** |
| **73.** | సందేశం | శిష్ట్లా వెంకటరావు | **151** |
| **74.** | ఎందరికో అడుగుజాడ | డా॥ ద్వానా శాస్త్రి | **151** |
| **75.** | అమరుడు | సన్నిధానం నరసింహశర్మ | **151** |
| **76.** | శిష్టులలో విశిష్టుడు... | ఆచార్య ఎస్వీ జోగారావు | **152** |
| **77.** | ఆప్తమిత్రులు | ఐ.వి.ఎల్. శాస్త్రి | **152** |
| **78.** | నేను – అచ్యుతరామరాజుగారు | బలివాడ కాంతారావు | **153** |
| **79.** | ఒక ఉదంతం | ఆకుల అప్పలరాజు | **154** |
| **80.** | "కళా సంస్కృతులకు మరోపేరు" | పద్మశ్రీ డా॥ తుర్లపాటి కుటుంబరావు | **155** |
| **81.** | స్ఫూర్తిదాయ సారథి | టి.వి.ఎన్.రాజు | **155** |
| **82.** | తీపిగుర్తులు | పద్మశ్రీ డా॥ నేరెళ్ళ వేణుమాధవ్ | **157** |
| **83.** | కళాప్రియుడు | మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి | **158** |
| **84.** | అనగనగా ఒక రాజు | డా॥ కొట్టిపాటి గంగాధరరావు | **159** |
| **85.** | సకల కళాసహృదయులు | గంగ | **160** |
| **86.** | కవిరాజు | బి.వి. బంగార్రాజు | **161** |
| **87.** | అచ్యుతారామ గణపతి | డా॥ జె. బాపురెడ్డి, IAS (Retd.) | **162** |
| **88.** | ఆశీర్వచనములు | కళాప్రపూర్ణ గంటి జోగి సోమయాజి | **163** |
| **89.** | ఆశంస | కళాప్రపూర్ణ చర్ల గణపతిశాస్త్రి | **163** |
| **90.** | రాజుగారి రచనలపై అభిప్రాయములు | సి.వి.సుబ్బన్న/ముదిగొండ వీరభద్రమూర్తి /డా॥ దాశరథి | **164** |
| | | రావిశాస్త్రి / బోయి భీమన్న / డా॥ బి. రామరాజు | **165** |
| **91.** | మరువలేని జ్ఞాపకములు | గిడుతూరి కన్నారావు | **166** |
| **92.** | బహుముఖ ప్రజ్ఞావంతులు | కొసనా | **166** |
| **93.** | నేనెరిగిన రాజుగారు | కందాళ శ్రీనివాసరావు | **169** |
| **94.** | స్వచ్ఛమైన మనసు / ఆశీర్వచనం | డా॥ రాగతి రమ / తుమ్మలపల్లి సీతారామమూర్తి | **170** |
| **95.** | నాకు తెలిసిన రాజుగారు | వై.వి. ఉషాకిరణ్ | **171** |
| **96.** | మచ్చలేని రాజు | రంగాభట్ల గున్నేశ్వరశర్మ | **172** |
| **97.** | నాటకాల రాజు | పొడుగు సుందరరావు | **173** |
| **98.** | మారాజు | తాతా విశ్వనాథశాస్త్రి | **175** |
| **99.** | సాహిత్యవేత్త – సౌజన్యమూర్తి | కొండేపూడి సుబ్బారావు | **177** |
| **100.** | ఉపాయనము | వసంతరావు రామకృష్ణారావు | **178** |
| **101.** | సింహావలోకనము | క్రొవ్విడి రామం | **180** |
| **102.** | జ్ఞాపకాల హరివిల్లు | దాట్ల గోపాలకృష్ణవర్మ | **181** |
| **103.** | చైతన్యశీలి | బి.వి. అప్పారావు | **183** |
| **104.** | కోహినూర్ | పద్మశ్రీ డా॥ కూటికుప్పల సూర్యారావు | **185** |
| **105.** | సంకలనకర్త – వివరాలు | గణపతిరాజు పెరుమాళ్ళరాజు | **187** |
| **106.** | సంకలనకర్త జ్ఞాపకాలు | గణపతిరాజు పెరుమాళ్ళరాజు | **188** |
| **107.** | ఎపిలోగ్ | గణపతిరాజు పెరుమాళ్ళరాజు | **192** |

# ప్రియమిత్రుడు

డా॥ ఆవంత్స సోమసుందర్
ప్రముఖకవి, సాహితీవేత్త

**పి.ఆర్.కాలేజీలో 1944**లో ఆంధ్రాభ్యుదయోత్సవాలు జరుగుతున్నాయి. తొలినాడు పగలంతా మీటింగ్ జరిగిన తర్వాత విద్యార్థులు ప్రదర్శించిన నాటకం చూడడానికి మిత్రులతో కలిసి వెళ్ళేను. ఆ నాటిక పేరు మర్చిపోయాను కానీ ఎప్పటికి మరిచి పోలేని ముసలివాని పాత్ర ఒక ఆజానుభాహుడు పోషించేరు. అప్పుడే తెలిసింది గణపతిరాజు అచ్యుత రామరాజుగారని. వారు కూడా ఇంటర్‌మీడియట్ చదువుతున్నారని తెలిసింది. నేను మొదటి సంవత్సరం చదువుతున్నప్పుడు ఆయన 2వ సంవత్సరం చదువు తుండేవాడు. కాకినాడ కాలేజీలో ఒక పద్ధతి మేథ్స్, స్పెషల్ కోర్సు తీసుకున్నవాళ్ళు ఒకసెక్షన్, సైన్స్ వాళ్ళు ఒక డివిజన్, ఆర్ట్స్ వాళ్ళంతా ఒక డివిజన్.

ఒక డివిజన్ వాళ్ళకి రెండో డివిజన్ వాళ్ళకు తెలియని పరిస్థితి. అచ్యుతరామరాజు స్టేజిమీద తన అద్భుత నటనతో నామీద విపరీత ప్రభావం ఎప్పుడైతే కలిగించారో అది మొదలు ఆయనతో స్నేహం చేయకుండా ఉండలేకపోయా. అప్పటికే నాటకాలు, ఉపన్యాసం 'కామన్ క్వాలిటీస్' అయినా కలుసుకోలేక పోయాను. మరునాడు ఆయన గురించి తెలుసుకున్నాను. కాని పేరులో రాజే కాని నిరహంకారి. ఆయన నటన గుంరించి రెండు ప్రశంసావాక్యాలు చెప్పానో లేదో ఆయన అమితానందంతో, విపరీత వినయంతో చేయి పట్టుకొని నిమిరారు. వారు వెళ్ళిపోయేంతవరకు కూడా మేం మంచి స్నేహితులం. స్నేహమాధుర్యం ఆయనకి బాగా తెలుసు. అభిప్రాయ భేదాలతో వైరం కల్పించుకొనే పద్ధతి ఆయనలో లేదు. నేను ఆ పద్ధతికి కొంత భిన్నమైనవాడిని అభిప్రాయభేదాలు శత్రుకూటాలుగా భావించేవారు. ఇదే ప్రధానంగా నా సాహిత్యజీవన యాత్రలో ఎదుర్కొన్న సమరానికి ఇదే కారణం.

విశాఖపట్నంలో హార్బర్, సింధియా కాక గొప్ప రచయితలూ ఉన్నారు. వారి సమకాలికులు రావిశాస్త్రి వగైరాలు అభిప్రాయ భిన్నత్వానికి శత్రువైఖరితో చూసేవారు. మా అచ్యుతరామరాజు విషయంలో నేనెప్పుడూ చూడలేదు. విశాఖలో జరిగిన ప్రతీ సాహిత్య సదస్సుకు ఆయన తప్పకుండా అధ్యక్షత వహించేవారు లేదా ఉపన్యాసం ఇచ్చేవారు.

ఒకసారి నేను విశాఖ వెళ్ళిన సందర్భంలో మీటింగ్ ఏర్పాటు చేసేరు. అది పూర్ణా సినిమాహాలు మేడమీద జరిగింది. సభాసదులు 200 మంది ఉన్నారు. గణపతిరాజు అచ్యుతరామరాజుగారు అధ్యక్షత వహించేరు. వసంతరావు వెంకట్రావుగారు వయసులో మా కంటే చాలా పెద్దవారు. పెద్ద ఉద్యోగాలు చేసేవారు. కానీ సాహిత్యం గుత్త ఆస్తిలాగ భావించేవారు.

అభ్యుదయవాదుల్ని ఖండించేవారు. ఒక వేదికమీద ఉపన్యాసం ఇవ్వడమంటే "రక్తపాతరహిత యుద్ధభూమిని చూసినట్టే" పెద్దవారుకదా అని ఆయన్ని ముందు మాట్లాడమన్నాను. ఆయన లేనస్తూనే నన్ను, ఆధునికుల్ని, ముఖ్యంగా అభ్యుదయవాదుల్ని విపరీతంగా నిందించడం

# నేనెరిగిన రాజుగారు

ప్రొఫెసర్ చందు సుబ్బారావు
విశ్రాంతాచార్యులు, జియోఫిజిక్స్ విభాగం, ఆంధ్రవిశ్వవిద్యాలయం

ఆజానుబాహుడూ, హుందా అయిన నడకా, స్నేహపూరిత చిరునవ్వూ, ప్యాంటు మీద లాంగ్‌కోట్‌తో సభల్లో సమావేశాల్లో కనిపించే గణపతిరాజు అచ్యుత రామరాజుగారు నాకు బాగా తెలుసని ఇతర నగరాల్లో చెప్పుకోవటం గర్వంగా వుండేది. ఆయనఆంధ్రా యూని వర్శిటీ సెనేట్ సభ్యుడు. కొంతకాలం ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యుడు చాలాకాలం ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యవర్గ సభ్యుడు. విశాఖ సాహితీ అధ్యక్షుడుగా 1500 పైచిలుకు సమావేశాలు నిర్వ హించి, రికార్డు స్థాపించి ఆ హెూదాతోనే శాసన మండలి కి ఎన్నికయ్యారు. ప్రభుత్వ వర్గాలలో ఆయనకు చాలా పరిచయం, పలుకుబడి వుండేవి.

నిజం చెప్పొద్దూ! రాజుగారిమీద దృష్టి రాచ కొండ విశ్వనాథశాస్త్రి గారి ద్వారానే కల్గింది. రాజుగారూ, శాస్త్రిగారూ చిరకాలం స్నేహితులట. ఇద్దరూ లాయర్లు. ఇద్దరూ రచయితలు. ఇద్దరూ నటులూ,నాటక బృం దాలకు పట్టుగొమ్మలు. ఇద్దరూ భేదాభిప్రాయాల్తో విడి పోయిం తర్వాత విశాఖలో రెండు రచయితల సంఘా లకు అధిపతులు. శాస్త్రిగారిది వామపక్ష అంతర్జాతీయ వాద వైఖరి. రాజుగారిది జాతీయవాద ప్రజాస్వామ్య ధోరణి. అంతకుమించిన తగాదాలు ఉన్నట్లు లేవు. లేనట్టున్నాయి. శాస్త్రిగారు తరచు తన మాటల్లో రాజు గారి ప్రశస్తి తెచ్చేవాడు. ఈ విషయంపై అచ్యుతరామ రాజుగారయితే ఏమిటంటారంటే.. అంటూ ప్రారంభిం చేవారు. చాలాకాలం ఇరువురూ 'విశాఖ రచయితల సంఘం'లో ఉండేవారట. నేను 1970లలో యూనివర్శి టీకీ చేరి రచయితగా విశాఖ వీధుల్లోకి ఉరికే నాటికి సంఘం నుంచి విడిపోయి రాజుగారు 'విశాఖ సాహితి'ని స్థాపించారు. మేమంతా వామపక్షవాదులం కనుక శాస్త్రిగారి విశాఖ రచయితల సంఘంలో ఉండి పోయాం. నాతోపాటు చలసాని ప్రసాద్, కృష్ణాబాయి, కే.యస్.చలం, కా.రా యిత్యాదులు 'విశాఖ రచయిత' ల సంఘంలో ఉండిపోయాం. లేదా వారితోపాటు నేను న్నానంటే బావుంటుంది. ఒక్కశాస్త్రిగారు, రాజుగారూ తప్ప అటూయిటూ సభ్యులు సమావేశాల ప్రాధాన్య తను బట్టి రావడం, పాలుపంచుకోవటం జరుగుతుం డేది. 1980ల నాటికి విశాఖ రచయితల సంఘానికి శాస్త్రిగారు అధ్యక్షులూ నేనూ కార్యదర్శిగా ఉన్న పరిస్థితి ఏర్పడింది. ఎక్కువమంది స్టార్లు మాతోనే వుండేవారు. రాజుగారి సంస్థలో భమిడిపాటి రామగోపాలం వంటి ఒకరిద్దరు వుండేవారు. కాని వారి సమావేశాలు సక్రమంగా, స్థిరంగా పట్టువదలని విక్రమార్కుని ముద్రలో సాగుతుండేవి. మళ్ళీ విశాఖ ర.సం.లో వామపక్ష భావాల్లో చీలిక లొచ్చి అ.ర.సం., వి.ర.సం.గా రెండు సంస్థలు ఏర్పడ్డాయి. తిరిగి అ.ర.సం. అధ్య క్షులుగా ఆచార్య దోణప్ప, కార్యదర్శిగా నేను ఉండే వాళ్ళం. ఏమాటకామాట చెప్పుకోవాలి. అభిప్రాయభేదా ల్లో, సిద్ధాంతాల విశ్వాసాల తేడాల్లో రాజుగారి సంస్థను మేము తూలనాడేవాళ్ళంగాని, వారు ఎప్పుడూ అలా చేసేవాళ్ళు కాదు. అలాగని వారి భావాలు వారికుండేవి. వాటితో రాజీపడేవారు కాదు. ఒకసారి రాజుగారు ఆంధ్రా యూనివర్శిటీ ఉపాధ్యక్షులు ఆవుల సాంబశివరావుగారి సంయుక్త నేతృత్వంలో ప్రపంచ తెలుగు మహాసభలు జరుగుతున్నట్టు వార్త వెలువడింది. శాస్త్రిగారిని సంప్ర దించలేదు. ఆయన సైన్యంలో సభ్యులైన మమ్మల్ని పిలవలేదు. శాస్త్రిగారు 'వైల్డ్' గా రియాక్టయ్యారు. 'ఏం టోయ్ ప్రపంచ తెలుగు సభలటోయ్... ప్రపంచాన్ని పంచుకుతిన్న జనమంతా దిగిపోతున్నారోయ్..." అని విశాఖ ర.సంఘాన్ని సమావేశపరచి ప్రపంచ సభల్ని బహిష్కరిస్తున్నట్లు తీర్మానంచేసి ప్రకటించాం. ప్రకటనమీద శాస్త్రిగారూ, నేనూ సంతకాలు చేసాం. అచ్యుతరామరాజుగారికి నిజంగా బాధకల్గినట్లు తెలిసింది. పెద్దపెద్ద వారంతా తరలివస్తే ఇక్కడ ఏం

# నాటక రంగం

# "తిరస్కృతి" నాటక సమీక్ష

అందమైన అమ్మాయిల్ని చూసి పరవశి మయ్యే స్వభావం మోహనుడిది. [illegible] గారు ఆరోగ్యాన్ని కోల్పోయి శానిటోరియంలో వున్నాడు. మంచంపటిన పెద్ద కొడుకును, పట్టపగ్గాలు లేకుండా తిరుగుతున్న చిన్న కొడుకును, చూచి మతిస్థిమితం లేకుండా వున్నాడు తండ్రి. మోహన్‌కు యింటి వ్యవహారాలలో శ్రద్ధలేదు. అన్నగారు ఎక్కడికి వెళ్లినదీ, ఎందుకు వెళ్లినది కూడా అతనికి తెలియదు. మోహన్ స్నేహితుడు చంద్రశేఖరం. మంచివాడు, బుద్ధిమంతుడు. మోహన్‌తండ్రి రమణయ్యగారి దగ్గర సెక్రటరీగా వున్నాడు చంద్రశేఖరం. మోహన్ తన మిత్రుడు చంద్రశేఖరంతో తను సాగించిన ప్రణయకథల గురించి ఉత్సాహంతో చెప్పుకుపోతున్నాడు. ఆ సమయంలో బెదురుచూపులతో, కంపిస్తున్న దేహంతో, చేతిలో పుస్తకాలతో ఓ చక్కని చుక్క మోహన్‌ముందు ప్రత్యక్షమయ్యింది. ఆమెను చూసీ చూడ్డంతోనే 'ప్రణయ కథకుడు' కొయ్యబారిపోయాడు. [illegible]డికి ఎందుకు వచ్చావ్ వెళ్ళిపొమ్మన్నాడు. మానాన్న చూస్తే కొంప మునుగుతుందన్నాడు. కాని ఆ అమ్మాయి అతని మాటల్ని వినిపించుకునే స్థితిలో లేదు. పరిస్థితి శృతిమించినదనీ తనను పెళ్ళి చేసుకోకపోతే తనకు ఆత్మహత్యకంటే గత్యంతరం లేదనీ కామేశ్వరి చెప్పింది. ఉత్తరక్షణంలో మోహనుడు దుష్యంతుడిగా మారిపోయాడు. అసలు నీ ముఖమే నాకు తెలియదు పొమ్మన్నాడు. యీ సమయంలో అతని మిత్రుడు చంద్రశేఖరం కలుగజేసుకున్నాడు. ఎంత చెప్పినా మోహన్ వినలేదు. నిరాశతో కామేశ్వరి నిష్క్రమించింది.

కామేశ్వరితండ్రి కుటుంబయ్య చాలా బీదవాడు. చనిపోయిన కొడుకును తలచుకొని మంచం పట్టివున్నాడు. అతనిని పూరడించడానికి అతని బంధువు, బడిపంతులు అయిన సోమనాథం వస్తాడు. సోమనాథం విచిత్రమైన వ్యక్తి ముక్కూ ముఖం తెలియని మనిషితో నయినా ఆత్మబంధువుతో మాట్లాడినట్లు మాట్లాడే స్వభావం కలవాడు. అక్కడ అతను చంద్రశేఖరాన్ని కలుసుకున్నాడు. తన కొడుకుకు పెళ్ళిచేసేందుకు 500 రూపాయలు అప్పు కావాలని ఆ సొమ్ము రమణయ్యగారిచేత యిప్పించమని చంద్రశేఖరాన్ని అడుగుతాడు. రమణయ్యగారు అప్పు యివ్వరని, లాభం లేదని చంద్రశేఖరం చెబుతాడు. అలా అంటే వీలులేదని నువ్వు తప్పకుండా సహాయం చెయ్యాలని సోమనాథం ప్రాధేయపడతాడు. గత్యంతరంలేక 'సరే' అంటాడు చంద్రశేఖరం. మర్నాడు సోమనాథం రమణయ్యగారి యింటికి వస్తాడు. చంద్రశేఖరాన్ని కలుసుకుంటాడు. యిద్దరూ మాట్లాడుకుంటూన్న సమయంలో వికలమనస్కుడైన రమణయ్య మేడ దిగివస్తాడు. సోమనాథం ఆత్మబంధువును చూసినట్లు పలకరిస్తాడు. యితను ఎవరు? అని అడుగుతాడు రమణయ్య. పిల్లలు కలవాణ్ణి, ఐదువందల రూపాయలు అప్పు కావాలనీ అంటాడు సోమనాథం. మనస్థిమితంలేని రమణయ్యకు యీ మాట వినగానే కోపం వస్తుంది. డబ్బులేనివాడవు పిల్లల్ని ఎందుకు కన్నావ్ బయటకు పొమ్మంటాడు. సోమనాథంకూడా కోపంతో రెచ్చిపోతాడు. సరిగా ఆ సమయంలో రమణయ్యకు టెలిగ్రాం వచ్చింది. శానిటోరియంలో వున్న పెద్ద కొడుకు జీవితాన్ని చాలించాడని. యీ వార్త తెలియగానే రమణయ్య నిలువునా కూలిపోతాడు. బద్ధ విరోధిలా పోట్లాడిన సోమనాథం రమణయ్యకు ఉపచారాలు చేస్తాడు.

సోమనాథం, చంద్రశేఖరం కలిసి కామేశ్వరిని వివాహం చేసుకోమని మోహనుడిని మర్యాదగా అడుగుతారు. అతను అంగీకరించడు. అతనిని బలవంతంగా అంగీకరింప చెయ్యడానికి ప్రయత్నిస్తారు. కామేశ్వరి ఆ సమయంలో ముందుకువచ్చి మోహనుడిని విడిచిపెట్టమని చెబుతుంది. అటువంటి మనిషిని తను ఎంతమాత్రం వివాహం చేసుకోలేనని తిరస్కరిస్తుంది.

"తిరస్కృతి" నాటకం. 12-5-57 నేదీ రాత్రి విశాఖపట్నం టౌనుహాలులో ప్రదర్శించ బడినది. సుప్రసిద్ధ రచయిత శ్రీ రాచకొండ విశ్వనాథశాస్త్రి గారి రచన. "వచ్చే కాలం" శీర్షికతో ఈ నాటకం 'భారతి'లో యిటీవల ప్రచురింపబడినది. సహజమైన హాస్యధోరణిలో సంభాషణలు నడిచినై. విశాఖ నాటక కళామండలివారు ఈ నాటకాన్ని చక్కగా ప్రదర్శించారు. కథలో ఎంత పట్టువున్నా సన్నివేశాలు కూడా తగినన్ని వుండాలి. మరికొన్ని సన్నివేశాలు వుంటే యీ నాటకం రంగస్థలంమీద ఇంకా ఎక్కువ రక్తికట్టివుండేది.

రమణయ్యగా శ్రీ అచ్యుతరామరాజు, సోమనాథంగా శ్రీ సన్యాసిరాజు, చంద్రశేఖరంగా శ్రీ సోమేశ్వరరావు ప్రతిభావంతముగా నటించారు. కామేశ్వరిగా కుమారి రాజేశ్వరి, మోహన్‌గా శ్రీ గోపాలరాజు గార్ల నటన సంతృప్తికరంగా లేదు.

కొత్తనాటకాలు కావాలంటున్న యీ రోజులలో యిటువంటి మంచినాటకాన్ని ప్రదర్శించిన విశాఖ నాటక కళా మండలి వారు అభినందనీయులు.

—సూర్యారావు.

శ్రీమదాంధ్ర
మహాభారతము
ఉద్యోగపర్వము
వెల రూ. 1-0-0
ఆంధ్రగ్రంథమాల,



(శ్రీ దుగ్గిరాలవారి సౌజన్యంతో)

# సకల కళాప్రపూర్ణ నిష్ణాతుడు

ఆచార్య పొన్నపల్లి వెంకటకృష్ణయ్య
విశ్రాంతాచార్యులు, ఆంధ్రవిశ్వవిద్యాలయం

జ్ఞానసంపన్నులైన కొందరు మహితుల పరిచయం ఎవరికైనా పూర్వజన్మ సుకృతంవల్ల మాత్రమే కలుగుతుందని నా విశ్వాసం. అటువంటి మహావ్యక్తులలో కళాప్రపూర్ణ గణపతిరాజు అచ్యుతరామరాజు గారొకరు. వారితో నా పరిచయం అయిదారేళ్లకు మించనిదే అయినా చిరకాలం తీపి గుర్తుల్ని మిగిల్చిన అపురూప స్నేహభరితం.

అరవై అయిదేళ్ళ వయస్సులో భర్తృహరి నీతి శతకానికి నేను కూడా ఒక పద్యానువాదాన్ని సంతరించి నా పరిధిలో నేనూ తెలుగు సాహిత్యవనంలో ఒక మొక్క నాటానని సంతృప్తిపడిన స్థితిలో ప్రప్రథమంగా విశాఖ సాహితి సమావేశానికి హాజరై సభానంతరం అధ్యక్షులైన అచ్యుతరామరాజుగారికి నా పుస్తకం ప్రతిని ఇచ్చాను. వారి బహుముఖప్రతిభాపాటవాన్ని గురించి నేను అదివరకే చాల విన్నాను గాని నేనెవరో వారికి అసలు తెలియదు. మూడో రోజు వారి వద్దనుంచి నాకు కార్డు వచ్చింది. "భర్తృహరినీతి ఈ వేళ చూచాను. కొన్ని చదివాను. అనువాద పద్ధతి నాకు ఎంతగానోనచ్చింది. సంస్కృత గ్రంథాల అనువాద విధానం గురించి నా అభిప్రాయాలకు ఎంతో దగ్గరగా ఉంది''. అభివందనలు, అభినందనలు" అని వ్రాశారు. మొదటి 'అభినందనలు' సాధారణ ప్రశంసావాక్యమే కావచ్చుగాని ఆ మాటని ఆమ్రేడితం చేయడం నాకెంతో ఉత్తేజాన్నిచ్చింది. శబ్దాని కున్న శక్తి అప్పుడు నాకు బోధపడింది. ఆ కార్డు మా మైత్రికి నాంది అయింది. కార్డుని స్కాన్ చేయించి భర్తృహరినీతి మలిముద్రణలో యథాతథంగా ముద్రింపించాను.

క్రమేపీ మా సాహిత్యానుబంధం అచిరకాలంలోనే బలపడింది. నేను విశాఖ సాహితి సమావేశాలకి ప్రతివారం హాజరవడం, తద్వారా నాకు పండిత నేమాని రామజోగిసన్యాసిరావుగారు, వేముగంటి వాసుదేవరావుగారు, ముద్దంశెట్టి హనుమంతరావుగారు మొదలైన ప్రముఖ రచయితలతోను, మరెందరో పండితులతోను పరిచయం లభించడంతో నేను ఇంకా సాహిత్యంలో కొద్దోగొప్పో కృషి చెయ్యగలనేమో అనే ఆశ చిగురించింది. ముఖ్యంగా రాజుగారితో ఏ కొద్దిసేపు మాట్లాడినా ఆ స్వల్పకాలంలోనే నా దృక్పథపు వైశాల్యం పెరిగినట్లు అనిపించేది. అంతేకాక ఇంకా రచనా వ్యాసంగం కొనసాగించాలనే ఉత్సాహం ఉరకలు వేసేది. వారి మాటల్లో అంతటి ప్రేరక శక్తి ఉందనడం అతిశయోక్తికాదు. అది వారి పలుకులలోని నిసర్గశక్తి. ఎందుకంటే అప్పుడు వారి కంఠం కూడా సరిగా పనిచేసేదికాదు. వారి గొంతు బాగా ఉన్న రోజుల్లో వాచికశక్తితో కూడిన వారి భాషణాలూ, ప్రసంగాలూ ఎంతటి పాటవంతో తులతూగేవో నా ఊహకందని విషయం. వారికి చిరపరిచితులైన వారే ఆ భాషణలు వినే అదృష్టానికి నోచుకున్నారు. నటుడిగా ఆయన గొప్పతనం నాకు ప్రత్యక్షానుభవం కాదు గాని సాహితీవేత్తగా ఆయన ఔన్నత్యాన్ని తల బాగాపైకెత్తి చూస్తున్నట్లు భావించేవాడిని, సమగ్రంగా అర్థం చేసుకోలేకపోయినా, వారి కవిత్వంలో మాధుర్యాన్ని, వారి సాహిత్య విమర్శనంలో లోతుని పూర్తిగా అవగాహన చేసుకోవడం నా స్థాయికి మించిన పని.

అస్మదాదులైన మిత్రుల మాటల్లో ఏ కొద్దిపాటి చమత్కారం గోచరించినా వెనువెంటనే మనస్ఫూర్తిగా

# ఒక వ్యవస్థ

కస్తూరి
సీనియర్ జర్నలిస్ట్

అభినవ శ్రీకృష్ణరాయలు అచ్యుతరామరాజు గారికి అభివందనాలు.

"ఒహెూ! కస్తూరి తిలకం, దయచేయండి యీ మధ్య తమ దర్శనం కరువైపోయింది"

యిలా వుండేది రాజుగారి పలకరింపు. చిన్నా పెద్దా తేడాలేకుండా అందరిని తమరు అంటూ సంభోదించి ఆదరించేవారు రాజుగారు. ఆయన పలకరింపులో ఆత్మీయత అందరినీ ఆకట్టుకునేది.

ఐదునిమిషాలు ముందుగా చెప్తే ఏ సభకైనా అధ్యక్షత వహించి ఏ విషయం మీదనైనా గంటన్నర తడుముకోకుండా ప్రసంగించి ఆ మాటలను ఆకట్టుకునేతీరు, అంతటి జ్ఞాపకశక్తి ఆయన స్వంతం. చారిత్రక అంశాలలో ఉపన్యసిస్తూ క్రీస్తుపూర్వం, క్రీస్తు తర్వాత తేదీలతో సహా ఆయన ఉదహరిస్తూ గంభీరంగా వుంటూనే ఛలోక్తులు విసురుతూ, హాస్యంపండిస్తూ అందరి మన్ననలూ పొందేవారు.

అచ్యుతరామరాజుగారు సనాతన సాంప్రదాయ పద్ధతులు అనుసరించినా, వేదాలూ, పురాణాలు తన ప్రసంగాలలో ఉదహరించినా ఆధునిక కవిత్వాన్ని ప్రోత్సహించేవారు. విప్లవ రచయితలు శ్రీ రాచకొండ విశ్వనాథశాస్త్రి, శ్రీకాళీపట్నం రామారావు లాంటివారు కూడా రాజుగారికి ఆత్మీయ మిత్రులే. వారు రాజుగారిని ఎంతగానో గౌరవించేవారు. దారులు వేరైనా కొన్ని సమయాలలో పరస్పరం కలుసుకుని యువ కవులకు స్ఫూర్తిగా నిలచేవారు.

ఒక్క సాహిత్య విషయాల్లోనే కాకుండా వ్యాపార వ్యవహారాల్లో కూడా ఆయన నాకు సహకరించేవారు. నేను 'వర్కింగ్ పార్ట్నర్'గా ఒక ప్రెస్సు నెలకొల్పి ప్రారంభించే సమయంలో ఆహ్వాన పత్రాలలో వారు పార్ట్నర్, తన పేరు ప్రొప్రయిటర్‌గా వేసుకొని నన్ను విస్మరించడం జరిగింది. ఆ విషయం నేను రాజుగారి దృష్టికి తీసుకెళ్ళాను. వెంటనే ఆయన స్పందించి న్యాయవాదిగా నోటీసు ఇవ్వడం సదరు ప్రెస్సు యజమాని క్షమాపణలు చెప్పి నాకు నష్టపరిహారం చెల్లించడం జరిగింది.

నేను మద్రాసులో 'బొమ్మరిల్లు' పత్రికలో పని చేస్తున్నప్పుడు అక్కడ ప్రెస్‌క్లబ్‌కు వెళుతుండేవాడిని వైజాగ్‌లో కూడా అలాంటి క్లబ్ ఏర్పాటు చేయాలని పాత్రికేయ మిత్రులను ఒక సమావేశానికి రమ్మని ఆహ్వానించాను. కాని వారు రాలేదు. సీనియర్లు వుండగా ఎవరో కుర్రాడు సమావేశం ఏర్పాటు చేయడమేమిటని హేళన చేసారు. ఆ విషయం తెలుసుకున్న రాజుగారు అప్పట్లో నేను ప్రచురిస్తున్న 'సినీప్రియ' పత్రికకు తనని 'గౌరవ సంపాదకుని'గా నియమించమని చెప్పారు. నేను వారి కోరిక మేరకు పత్రికలో ఆయన పేరు గౌరవ సంపాదకునిగా వేసాను. రాజుగారు తమ స్వగృహంలో సమావేశం ఏర్పాటు చేస్తే పాత్రికేయులు అందరూ తాత్కాలికంగా రాజుగారినే అధ్యక్షునిగా చేసారు. ఆ విధంగా ఏర్పడిందే 'వైజాగ్ ప్రెస్‌క్లబ్'!

రాజుగారు అజాత శత్రువు. విశాఖ సాహితికి అధ్యక్షునిగా ఎనలేని సేవలు చేసారు.కొన్నాళ్ళు సాహితికి కార్యదర్శిగా వుండే అదృష్టం. నన్ను వరించింది. ప్రౌఢ కవిగా, రచయితగా, నటుడిగా,రాజకీయ నాయకుడిగా, సంగీత నాటక అకాడమీ, రాష్ట్ర, కేంద్ర సాహిత్య అకాడమీల సభ్యునిగా ప్రతిష్టాత్మక సంస్థల ద్వారా అనితర సాధ్యమైన కృషిచేసి ఎందరో మేధావులకు ఆప్తులయ్యారు. నాటక పితామహ, నటరత్న, సువర్ణఘంటా కంకణ పౌర సన్మానం, వందలాది సంస్థల సన్మానాలు పొందడమే కాకుండా కళాప్రపూర్ణగా రాణించారు. అలాగే చివరి వరకు జీవించారు.

# "గోవిందుడు అందరి వాడేలే..."

ద్విభాష్యం రాజేశ్వరరావు
కథా, నవలా రచయిత

1987 ఫిబ్రవరి నెలలో ఓసాయంకాలం నేను రాజుగారింటికి వెళ్ళేను నన్ను చూడగానే ముఖమింత చేసుకుని "రండి!రండి! మీకు వెయ్యేళ్ళాయుష్షు! ఇంకా నేనే మీకు కబురు చేద్దామనుకుంటున్నాను" అన్నారు ఎంతో సంతోషంగా.

"చెప్పండి సార్! ఏమయినా శుభవార్తా?" అంటూ అడిగేను

"శుభవార్తే! 'ఇండోసోవియట్ కల్చరల్ ఫ్రెండ్ షిప్ సొసైటీ' తరపున మనిద్దరం సోవియట్ యూనియన్ వెళ్ళబోతున్నాం, ఏప్రిల్ ఆఖరు వారంలో ... ఇవిగో ఫారాలు వాటిని నింపి సంతకాలు పెట్టి ఇవ్వడమే మీ పని! మిగిలిన వ్యవహారమంతా నేను చూసుకుంటాను" అంటూ మాటలు ఆపి టేబిలు సొరుగు ముందుకులాగి, దానిలోంచి కొన్ని కాగితాలుతీసి నా ఎదర వుంచేరు. నేను కొంతసేపు పోయాక ఆశ్చర్యం లోంచి తేరుకున్నాను.

"ఏమిటి సార్! ఇదంతా! రష్యా వెళ్ళటమంటే రాజమండ్రీ వెళ్ళటంకాదుగదా! డబ్బులసంగతో!" అన్నాను కాస్త వెనకడగు వేస్తూ "డబ్బులా!... ఎంత?... మహాఅయితే ఓ పదివేలు... మొత్తం పదహారు రోజుల పర్యటన! అయిదారు మహానగరాలు తిరుగుతాం, మంచి హొటళ్ళలో బస ఏర్పాటు చేస్తారు. మనం స్వంతంగా ఈ ఏర్పాట్లు చేసుకుని వెళ్ళాలంటే ఏభయి వేలయినా చాలదు! 'సొసైటీ' ద్వారా వెళ్తున్నాం కనుక ఆ గౌరవం వేరు! నన్ను మిమ్మల్నీ రమ్మన్నారు వాళ్ళు! మీ తరపునా నేనే హామీ ఇచ్చేశాను. డబ్బు గురించి ఆలోచించకండి మీకు కష్టమయితే నేను పెట్టుకుం టాను" అన్నారు.

రాజుగారు నామీద చూపుతున్న అభిమానానికి కొంతసేపు మాట్లాడలేకపోయాను. కొంచెం నసుగుతూ "ఏప్రిల్, మే అంటే మా ప్లాంటు 'షట్‌డౌన్' సమయం. ఆ టైములో నాకు శెలవు దొరకటం కష్టం" అన్నాను. "నేను మీ జనరల్ మేనేజర్ రఘునాథరావు గార్కి ఫోన్ చెయ్యనా?"అంటూ టేబిలు మీది ఫోను తియ్యబోయారు. ఆయన అన్నంత పనీ చేసే మనిషే!!

"వద్దు! నేనే ఏదో సర్దిచెప్పుకుంటాను లెండి!..." అంటూ కాస్సేపాగి "పదివేలూ ఎప్పటికి కట్టాలి మనం? అంటూ అడిగేను.

"దాని గురించి ఆలోచించకండి ప్రస్తుతం! మనిద్దరి డబ్బూ నేను కట్టేస్తాను. మీరు నాకు తరువాత ఇద్దురుగాని..." అంటూ ముందా కాగితాలు నింపి సంతకాలు పెట్టి ఈవేళ తేదీ వెయ్యండి. ఈ కాగితాలు ఎల్లుండికి వాళ్ళకి చేరాలి... అది సరే మీకు పాస్‌పోర్టు వుందికదా?" అని అడిగేరు. 'గల్ఫ్' ఉద్యోగాల ప్రయత్నాలకోసం తీసుకున్న 'పాస్‌పోర్టు' నా వద్ద సిద్ధంగానే వుంది ఆ మాటే చెప్పేను. "నాకు తెలుసు మీ దగ్గర ఉంటుందని..." అంటూ ఏవో కబుర్లు చెబుతూ ఫారాలు నాచేత నింపించారు. తర్వాత ఆఫీసుగది లోంచి రాజుగారింట్లోకి వెళ్ళేను. రాజుగారి భార్యతో "రాణీగారూ (చనువుతో ఆవిణ్ణి అలా సంబోధించే వాణ్ణి) మీ ఆయన్ని రెండు వారాలబాటు రష్యా తీసుకుపోతున్నాను. మీకు ఎడబాటు కల్గిస్తున్నందుకు మీరు నన్ను క్షమించాలి" అన్నాను నవ్వుతూ.

"శుభవార్తే చెప్పేరు. తీసుకుపోదురుబాబూ... రెండు వారాలు కాదు! ఓ రెండు నెలలు తీసుకుపోండి ఆయన 'నస' పడలేకపోతున్నాను! నేను కాస్త సుఖపడతాను" అంటూ నవ్వేరు. తర్వాత "మీరూ, ఆయనా

# బహుముఖ ప్రజ్ఞా భాస్వరులు

డా॥ మీగడ రామలింగస్వామి
పద్య, నాటక రచయిత

నేను తెలుగు ఏం.ఏలో చేరిన సంవత్సరం అంటే 1979 తేదీ బాగా గుర్తులేదుగాని,మొదటి సంవత్సరంలోనే ఓ సాహితీ కార్యక్రమం తెలుగుశాఖవారు పెట్టారు. వక్తల్లో ఒకరుగా గణపతిరాజు అచ్యుత రామ రాజుగారు వస్తున్నారని మా మాస్టారు ఆచార్య కొర్ల పాటి వారు చెప్పారు.

ఆరోజు మొదటిసారిగా విన్నా ఇంటిపేరులో ఓరాజు, ఒంటిపేరులో ఓరాజు, వంశం కూడా రాజు వంశం. చాలా బావుందే ఇక ఆయనెలా ఉంటారో, ఉపన్యాసం ఎలా ఉంటుందో, ఈ రాజత్రయానికి సరిపడ్డట్టుంటుందో!! లేక, ఇలా అనేక ఆలోచనలు నాకు వచ్చాయి.

సరే, చాలా ఆసక్తిగా చూస్తున్నాను. అప్పుడే భాషాప్రవీణ పి.ఒ.ఎల్. మహారాజ సంస్కృత కళాశాల లో చదువుకొని వచ్చిన వాణ్ణికావడం, పైగా సాహితీ వేత్తల ప్రసంగాలు బాగా వినాలనే కుతూహలం ఉండడంచేత మనసులో రాజుగారిని చూడాలని, అతన్ని వినాలని తహతహ ఎక్కువైంది. అన్నట్లు ఆ సభకు ప్రొఫెసర్ ఆచార్య ఎస్.వి.జోగారావుగారు. ఆచార్య కొర్లపాటి వారు పెద్దపెద్దవాళ్ళు ఉన్నారు.

నాకు బాగా గుర్తు. నన్ను ప్రార్థన చెయ్యమన్నారు. నేను కావాలని, పెద్దలందరి దృష్టిలో పడాలనే అభిజ్ఞానశాకుంతలంలో నాంది శ్లోకం "యా సృష్టిస్రష్టురాధ్యా" అందుకున్నాను. పెద్దలందరితో పాటు రాజుగారు విన్నారు. సరే వారి ఉపన్యాసం అందుకున్నారు. ఓ గంట మాట్లాడారు.అందులో వారి సాహితీప్రజ్ఞా విశేషం, సంస్కృతీ విశ్లేషణాచణత్వం, చారిత్రిక నేపథ్య సమాలోచనం, సంస్కృతాంధ్రాంగ్ల భాషా వైశారద్యంతోపాటు, విషయ సేకరణారమ్యత్వం ముఖ్యంగా వారి గళగాంభీర్యం, వారి పరమాకర్షణీయ మైనరూపం, వీటన్నింటినీ మించి వినయం, వారి సంస్కారపూర్ణత్వం నన్ను మంత్రముగ్ధుణ్ణి చేశాయి.

ఉపన్యాసం అయింది. నేను మౌనంగా నిలబడ్డాను. నమస్కారం అని కూడా అనలేదు. మనసు నిండా అతనిలోఉన్న ఇన్ని గుణాలు నిండిపోయాయి. నోటమాట రానీయలేదు. ఇంతలో వెళ్తూ నా దగ్గరకు వచ్చి మీరు చదివిన కాళిదాసశ్లోకం నన్ను చాలా ఆనందపరచింది. చదివేతీరు బాగుంది. మీ గాత్రం అద్భుతం అని దగ్గరకు చేరదీసుకుని వెళ్ళారు.

అప్పటికే అచ్యుతరామరాజుగారంటే, గౌరవం ఉన్నతస్థితికి చేరిన నాకు, అది మహోన్నత స్థితికి చేరింది. మూడు రాజు శబ్దాలు వారిలోనే ఉన్నాయి. అవన్నీ సార్థక నామధేయాలుగా నాకు అనిపించాయి. సహృదయ సార్వభౌములుగా వారిని సంభావించుకున్నాను. ఆ తరువాత వారిలో ఉన్న న్యాయశాస్త్ర వైశారద్యం, వారి వివిధ రచనా విన్యాసం, సభను నడిపించే సామర్థ్యం ఇలా ఒకటేమిటి? వారి విశ్వరూపాన్ని నేను దర్శించాను.

ఎన్నోసార్లు వారింటికి వారి పిలుపు మేరకు వెళ్ళాను. ఎన్నెన్నో అగాధమైన విషయాలు, ఆధునిక సాహిత్యంలో గురజాడ, శ్రీశ్రీ మొదలగు మహాకవుల విశేషాలు, ఆసక్తితో వినేటట్లు గంటల తరబడి చెప్పేవారు. వృత్తిపరంగా వారివద్దకు వచ్చే వాళ్ళను

# సరిలేరు మీకెవ్వరూ...

భళ్ళమూడి రామమూర్తి
రంగస్థల దర్శకుడు

1995 నుంచీ 2004 వరకు గణపతిరాజు అచ్యుతరామరాజుగారే మా గౌరవ అధ్యక్షులు. కర్త, కర్మ, క్రియ ఆయనే.

గణపతిరాజు అచ్యుతరామరాజుగారు మహామనీషి. సభామర్యాద నెరిగి ఇటు పండితులను అటు పామరులనూ రంజింపజేయగల గొప్ప వక్త. ఏ 'ఇజం'లోని ప్రయాణించే రచయితనైనా కవినైనా తనతో కలుపుకోగల రచయిత, కవీ. అందుకే ఈయన మార్గం ఎందరికో ఆదర్శం. మరెందరికో మార్గదర్శి.

రాజాంలో చదివేరోజుల్లోనే పౌరాణిక, పద్య నాటకాలకు ప్రభావితులై నాటకం పట్ల మక్కువ పెంచుకున్నారు. సి.బి.యం. హైస్కూలులో చదివే రోజుల్లో స్కూలు శత వార్షికోత్సవ సందర్భంగా ''జమీందార్'ఆఫ్ బొంకుల దిబ్బ'' అన్న నాటికలో కథానాయకుడిగా నటించి వెండి కప్పు బహుమతిగా పొందారు. ఆ పిన్న వయస్సులోనే ఆయన వ్రాసిన తొలికథ 'కుక్క' ప్రచురితమైంది.అలా ప్రారంభమైన ఆయన సాహితీ పయనంలో ఎన్నో నాటకాలు, కథలు, కవితా సంపుటాలు, ఆయన కలంలోంచి జాలువారాయి అందుకే శ్రీరాజుగారిని కేంద్ర సాహిత్య అకాడమీకి దక్షిణాది రాష్ట్రాల తరపున సభ్యునిగాను సలహాదారునిగాను చేసింది.

ఆయనకు తెలియని కవిగాని నటుడుగాని లేడు. విశాఖ నగరంలో ఆయనకు సాటి ఆయనే.... ఆయనకు సరిలేరు ఎవ్వరూ...

రాజుగారి గురించి చిన్నప్పటి నుంచి తెల్సు. నేను 1985లో పూర్ణోదయా స్టార్ ఆర్ట్ గిల్డ్ అనే సంస్థను ప్రారంభించాను. మా సంస్థకు గణపతి రాజు అచ్యుతరామరాజులాంటి వారు గౌరవాధ్యక్షులుగా ఉంటే సంస్థకు గుర్తింపు ఉంటుందని ఆయన దగ్గరికి వెళ్ళాను. ఆయన నామీద అభిమానంతో ఒప్పుకున్నారు. ఆనాటి నుంచి 2004 వరకు మా సంస్థకు ఆయనే గౌరవ అధ్యక్షులు. 1979లో నేను యన్.యస్.డి (నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా) వర్కుషాపులో ట్రైయినింగ్ అయిన తరువాత నాఆలోచనలు భిన్నంగా ఉండేవి. ముఖ్యంగా నాకంటూ ఒక ప్రత్యేక మార్గం కావాలని వీధినాటకాన్ని ఎంచుకున్నాను. ప్రథమ ప్రదర్శనగా గణపతి రాజు అచ్యుతరామరాజుగారు వీధినాటిక ఆవిర్భావానికి 1985 అక్టోబరు 18వ తేదీన, సంగీత జనకుల అధిపతి శ్రీ ఐ.వి.యల్. శాస్త్రిగారి సమక్షంలో నా వీధినాటకం ఆవిర్భవించింది. ఆరోజు గణపతిరాజు అచ్యుతరామరాజుగారు జెండా ఊపగా పుర ప్రముఖులెందరో హాజరయ్యారు. అప్పటినుండి నేటి వరకు కొన్ని వేల వీధినాటికలు ప్రదర్శించాము. ప్రద ర్శిస్తూనే ఉన్నాము. కొన్నాళ్ళు రాజుగారి సలహా మేరకు 'ఉడాపార్క్' నే వేదికగా చేసుకొని క్రమం తప్పకుండా 30 రోజులు పాటు 'పెద్దబాలశిక్ష' ప్రదర్శించాము. ఇలా వందలాది ప్రదర్శనలతో ముందుకు వెళ్తుంటే మా వీధి నాటికల చరిత్ర గిన్నీస్ బుక్కుకు ఎక్కించాలని రాజుగారు ఆరోజుల్లో చాలా

# రాజుగారితో నా అనుభవాలు

వెల్చేటి సుబ్రహ్మణ్యం
పాత్రికేయులు

జీవితంలో పరిచయాలు చాలా రకాలుగా వుంటాయి. కొన్ని కేవలం పరిచయాలుగా మిగిలి పోతాయి. కొన్ని అనుబంధాలుగా మారతాయి. మరి కొన్ని అంతరంగికులుగా చేస్తాయి. రాజుగారితో నాకు ఏర్పడిన పరిచయం నన్ను అదిగో ఆ మూడవ కోవ లోకి చేర్చింది. అందువల్ల రాజుగారి ప్రస్తావన వస్తే అనేక విషయాలు గుర్తుకు వస్తాయి. నన్ను ఎప్పుడు దత్తుడుగారు అని పిలిచేవారు. సభలలోగాని ఇతరత్రాగాని మా 'దత్తపుత్రుడు' అనే పరిచయం చేసేవారు.

మా మేనమామ వద్దిపర్తి రామచంద్రరావు చిన్నతనంలో రాజుగారితో కలసి సిబియం హైస్కూలు లో చదువుకున్నారు. వారిద్దరూ సన్నిహిత మిత్రులు.

అయితే నాకు రాజుగారితో పరిచయం అనుకోకుండా జరిగింది. నాటక రంగంలో రాజుగారి శిష్యుడు రావుజీ గారితో నాకు బాగా పరిచయం వుంది. గణేష్‌పాత్రో 'కొడుకు పుట్టాల' నాటికపై Irish playwright JM Synge రాసిన 'Riders to the Sea' ప్రభావం గురించి ఆయనతో మాట్లాడితే, Western Drama గురించి మా గురువు గారికి బాగా తెలుసు ఆయనతో మాట్లాడండి అని చెప్పి, నన్ను తీసుకువచ్చి రాజుగారికి పరిచయం చేసారు. తెలిసీ తెలియని కుర్రతనంతో ఆయనతో చాలాసేపు చర్చించాను. తెలుగు నాట కాలపై ఆంగ్ల ప్రభావం గురించి పెద్ద మనసుతో నాకు చాలా విషయాలు రాజుగారు వివరించారు. నన్ను ఇంటిలోకి తీసుకెళ్ళి తన చిన్ననాటి మిత్రుని మేన ల్లుడిగా వారి సతీమణికి పరిచయం చేసారు. కలసిన వేళా విశేషం ఏమిటోగాని ఇక నుండి మీరు మాకు దత్తుడు అన్నారు. అలా మొదలైన పరిచయం అనతి కాలంలోనే ఆయనకు ఎంత అంతరంగికునిగా చేసింది అంటే వారి ఇంటి విషయాలు కూడా చర్చించే అంత దగ్గరగా చేసింది.

రాజుగారిని నాటక రంగంమీద చూసే అవ కాశం దక్కలేదు కాని వారి నటనా వైదుష్యం నాకు బాగా తెలిసే సంఘటనలు చాలానే వున్నాయి. రాజు గారితో నా చర్చ సాధారణంగా అందరు వెళ్ళిపోయాక రాత్రి 9 గంటల తరువాత భోజనం చేసి ఆయన మంచంమీద పడుకుంటే నన్ను ప్రక్కన కూర్చోమని వివిధ విషయాలు చర్చించటం జరిగేది. ఒకోసారి అది దాదాపుగా జాగరం చేసినట్టుగా వుండేది. భక్త రామ దాసు, ఖిల్జీ రాజ్యపతనం, రోషనార, ప్రతాపరుద్రీయం వంటి తొలినాటి తెలుగు నాటకాలగురించి వాటి సం విధాన శిల్పాలు ఆయన కూలంకషంగా వివరించారు. పాత్ర పోషణకు పాత్ర స్వభావం మాత్రమే కాక నటుడు తన డైలాగు ద్వారా ఓ మానసిక ఉద్విగ్నస్థితి ప్రేక్ష కునికి ఎలా కల్పించగలడో ఆయన వివిధ పాత్రల డైలాగులను విభిన్న రీతులలో పలికి వినిపించారు. డైలాగు చెప్పే విధానంలోని దృశ్యాన్నీ కళ్ళకు కట్టినట్లు చూపించేతీరు ఎలా వుంటుందో చెప్పారు. గ్రీక్ ఇంగ్లీష్ నాటకాల గురించి కూడా చాల విషయాలు ఆయన దగ్గర తెలుసుకున్నాను.

రంగస్థల దిగ్గంతుడు పీసపాటి నరసింహ మూర్తిగారు రాజుగారిని అన్నగారు అని పిలిచేవారు. ఒక సారి రాజుగారి ఇంటికిఆయన వస్తే శ్రీకృష్ణపాత్రపై నేను ఆయనతో చర్చ మొదలుపెట్టి అనేక విషయాలు తెలుసుకోవడం జరిగింది. మధ్యలో రాజుగారు కల్పించుకొని దత్తుడుగారు వారిని అందరూ కృష్ణ పాత్రకే పరిమితం చేస్తారు నిజానికి ఆయన ప్రతిభ చూడాలంటే నక్షత్రకుని పాత్రలో చూడాలి అన్నారు.

# అంతరంగ తరంగాలు

డా॥ టి. సరస్వతీదేవి
నటి, వ్యవస్థాపకురాలు, లెబెన్స్‌హెల్ఫే

**నా అంతరంగంలో నేటికీ నెలకొనివున్న పితృ సమానులు అచ్యుతరామరాజుగారిని గురించి నా జ్ఞాపకాల పుటలలోంచి ....**

నా అంతరంగంలో నేటికీ నిక్షిప్తంగా మూర్తీభవించి ఉన్న కళాచైతన్యులు డాక్టర్ గణపతిరాజు అచ్యుతరామరాజుగారు వారి పెద్దబ్బాయి అచ్యుత రామరాజుగారి 91వ జయంతిని పురస్కరించుకొని ఒక వ్యాసం రాయమన్నారు. అచ్యుతరామరాజుగారి షష్ఠ్యబ్ధిపూర్తి మహోత్సవ కమిటీకి అధ్యక్షులుగా జస్టిస్ ఆవుల సాంబశివరావుగారు అధ్యక్షులుగా వుండి నన్ను ముందుకు నడిపించారు. వారి సారధ్యంలో యీ సాంస్కృతికోత్సవం దిగ్విజయంగా జరగాలనే నా ఆకాంక్షను వారు మనస్ఫూర్తిగా అభినందించారు. ప్రధాన కార్యదర్శి హోదాలో రథసారధ్యం మీరు వహించండి. మీకు వెన్నుదన్నుగా నేనుంటాను అని నా అభ్యర్థనను వారంగీకరించారు.

వారిచ్చిన అభయంతో ధైర్యం సమకూరగా, దానినే కొండంత అండగా స్వీకరించి, శ్రీ ఆవుల వారివెనుక అడుగులువేస్తూ ముందుకి సాగి, ఆ ఉత్సవాన్ని నయనానందకరంగా నిర్వహించగలగడం ఓ అపూర్వమైన ఘట్టంగా యీనాటికీ నాజ్ఞాపకాల పుటలలో చోటు చేసుకుందనే అద్వితీయ భావనే నా హృదయంలో నేటికీ చోటుచేసుకున్నది. అచ్యుత రామరాజుగారికి తన బలం, తనవారైన బలగం, తన కంటూ ఓ కుటుంబం వున్నా, కేవలం వారి మానస పుత్రినైన నాకూ యింతటి అవకాశం రావడం ఓ అదృష్టంగానే భావిస్తాను.

రాజుగారిని గౌరవించినవారూ, అపారమైన అభిమానం కలిగినవారూ, ప్రముఖ వ్యాపారవేత్తలు, అధికారులు, అనధికారులూ, కళాకారులూ, కళావేత్తలూ, రచయితలూ, కవులూ, న్యాయవాదులూ, విశాఖ పుర ప్రముఖులూ, యిలా ఒకరేమిటి, వారి నెరిగిన వారెందరో తమ రాకతో యీ షష్ఠిపూర్తి ఉత్సవానికి ఎంతో శోభని చేకూర్చారు. అసలు నేనెందుకు యీ బృహత్కార్యాన్ని చేపట్టాను? అవును నాకేమిటి సంబంధం? నేనెందుకు యీ బాధ్యతను నామీద వేసుకున్నాను? అందుకు నా మనస్సు నాకు గట్టిగా చెప్పిన సమాధానం ఒక్కటే! "వారికి నేను మానస పుత్రిని. వారు నాకు పితృసమానులు. గురుతుల్యులు. కొన్నితరాలవారికి వారు స్ఫూర్తిప్రదాతలు. ఈ విధంగా నా అంతరంగ తరంగాలు చేసే చిరుసవ్వడిలో కొట్టు మిట్టాడుతూవున్న నాకు, నా హృదయ దర్పణంపై చిరునవ్వు చిందిస్తూ, ఆజానబాహులూ, అరవింద లోచనులూ అయిన సంపూర్ణ కళామూర్తి గణపతి రాజు అచ్యుతరామరాజుగారు కనపడగానే, చటుక్కున ఉలిక్కిపడి కళ్ళుతెరిచాను. ఆయనలేరు. కళ్ళునులుపుకుని మరీ చూశాను. అప్పుడూ వారు కనపడలేదు. మంచం దిగి అటూ ఇటూ మళ్లీ చూశాను. అయినా వారు గోచరించలేదు. అది నిద్రో లేక స్వాప్నిక అవస్థో యిప్పటికీ నాకు అర్థం కావటంలేదు. నా మనస్సు మాత్రం గట్టిగా చెబుతోంది. నేను చూసినది వారినే అని. నా హృదయం మరింత గట్టిగా ఘర్జించింది. వారు సర్వశ్రీ అచ్యుతరామరాజుగారేనని.

నెనెరిగిన అచ్యుతరామరాజుగారిలో కళాతృష్ణ మెండుగా వుండేది. లలిత కళలపట్ల వారికి మక్కువ ఎక్కువ. అందుకే ఎవరిలో ఏ కళానైపుణ్యం వున్నా వెంటనే స్పందించి వారిని ప్రోత్సహిస్తూ వుండే

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Kalaprapurna+Ganapatiraju+Achyutaramaraju**

* * *